ఆంధ్రప్రభ వంగూరి ఫౌండేషన్
అంతర్జాతీయ తెలుగు
రచయిత్రుల కథల పోటీలో
5000 రూపాయలు
బహుమతి పొందిన
కథ **7**



క థ

# పిడికెడంత గుండె హిమాలయమంత మనిషి..

"ఎక్కువ మాట్లాడావంటే జేబులో వేసుకుని పాఠం చెప్తాను, జాగ్రత్త" ఫిజిక్స్ మాష్టారి బెదిరింపు.

**- కల్లూరి శ్యామల**

"ఎంత కష్టమైన సమ్ ఇచ్చినా నిమిషాల్లో చేసేసి నలుగుర్నీ మాట్లాడిస్తావెందుకు? ఇంకోసారి మాట్లాడుతూవుంటే చూసానంటే కిటికీలోంచి బయటపడేసి పాఠాలు చెప్తాను, ఏమనుకుంటున్నావో" బయాలజీ మాష్టారి బెదిరింపు.

విష్ణు ఎప్పుడూ అంతే! మహాచురుకైన బుర్ర వారసత్వంగా వచ్చింది. ఎంత కఠినమైన ప్రశ్నాపత్రం ఇచ్చినా అరగంటలో సమాధానాలు రాసేస్తాడు. మిగతావాళ్లందరూ మూడు గంటలు కష్టపడి సమాధానాల కోసం బుర్ర బ్రద్దలు కొట్టుకుంటుంటే తను హాయిగా వెనక్కివాలి కూర్చుని అందర్నీ గమనిస్తూ తన చురుకుతనానికి తనే ఆనందిస్తూ అందరిలో ఒక విధమైన న్యూనతాభావనని కలిగించటంలో విష్ణుదిట్ట. అతన్ని తెలివితేటలతో జయించలేని అతని క్లాస్ మేట్సూ, అతని మేధాశక్తిని పరిక్షించే మేధ, సామాగ్రి తమ దగ్గర లేకపోవడంతో విసుగెత్తిన ఉపాధ్యాయులూ అతన్ని అదుపులో దంచటానికి ఏకైక సాధనంగా అతని పొట్టితనాన్ని వాడుకునే వాళ్లు. పొట్టివాడికి పుట్టెడు బుద్ధులు, పొట్టి బుడంకాయ పొయ్యిలో వంకాయ అని రకరకాలుగా వేళాకోళం చేసి కొంత కసిని తగ్గించుకునేవాళ్లు. గట్టిగా కంప్లైట్ చేద్దామనుకున్నా సరదాకి చేసినట్టు వుండేదేకాని లోలోపలి కసితో చేసినట్టు వుండేదేకాని లోలోపలి కసితో చేసినట్టు వుండేదికాదు. అవహేళనలని భరించటం కూడా విష్ణుకి చిన్నప్పటి నుంచీ అలవాటయి పోయినా తన పొట్టితనం మీద అతనికి చాలా కోపం అసహ్యం అనడం అతిశయోక్తికాదు.

తల్లి వసుంధరకి ముందునుంచీ ఎప్పుడూ భయమే! ఇంత తెలివైన తన కొడుకు ఎవరైనా భౌతికంగా అతని పొట్టితనాన్ని వేళాకోళం చేస్తే అసలు భరించలేడు. వెంటనే కోపంతో చేతికి ఏది అందితే అది విసిరి స్కూల్లో ఎన్నో తగాదాల్లోకి దిగేవాడు. తల్లికి ఎప్పుడు ప్రాణం మీదకి తెచ్చుకుంటాడోననే భయమే! అసలే చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి దిక్కులేకుండా పెరిగాడని ఆ తండ్రే వుంటే వాడి భవిష్యత్తు ఇంకా ఎంతబాగుండేదోనని ఆవిడ అనుకుంటూ వుంటుంది. ‘‘బాబూ, నీవు బాగా చదువుకోరా అని చెప్పవలసిన అవసరం లేకుండా నీ అంతట నువ్వే చదువుకుని పైకొస్తున్నావని సంతోసించాలో తెలియదు, ఏ రోజు ఎవరితో దెబ్బలుతిని ఎవరిని కొట్టి ఎల్లాంటి పరిస్థితిలో ఇంటికి వస్తావో అనే భయంతో బ్రతకాల్సి వస్తోందని విచారించాలో నాకు తెలియదు. ఎందుకు నాన్నా, అల్లా తగదాలు పడతావు ఎవరైనా



మనల్ని ఏమైనా అంటే మనం చిన్నవాళ్లం అయిపోము కదా! అన్నవాళ్ల...''

''ఆ అరువాళ్లు వాళ్ల కర్మాన వాళ్లే పోతారు, నువ్వు నోర్మూసుకు వచ్చెయ్యి అంటావు. నాన్నలేడని నువ్వు అందరికీ భయపడుతూ బ్రతికేవు కాబట్టి నేను కూడా అలాగే వుండాలంటావు. అమ్మా, ఒకమాట చెప్పు. నాన్న ఏదో ఒక రోజున ఎవర్నీ తిట్టకుండా కొట్టకుండా ఇంటికి రమ్మన్నాడని జీవితాంతం ఒదిగి ఒదిగి బ్రతకాలంటావా? అందరూ నన్ను చిన్న బుచ్చారని కాదుగానీ నాకేం తక్కువయ్యిందనీ ఇలా భయపడుతూ బ్రతకాలంటావు?'' ఇలా ఎదురు వాదనల్లోకి దిగేవాడు.

అయితే తెలివితేటల్లో అతన్ని మించిన వాళ్లు లేరు. వయస్సు పెరుగుతున్న కొద్దీ ఎవరైనా శారీరకంగా అతన్ని వెక్కిరిస్తే, వేళాకోళం చేస్తే ఇంకాబాగా చదివి పంతంగా అందరికంటే నాలుగెక్కువ మార్కులు తెచ్చుకుని వాళ్లకి తగిన బుద్ధిచెప్పానని సంతోషించేవాడు విష్ణు అనబడే విష్ణువర్ధనరావు. ఈ రకంగా రెండురకాలైన విభిన్న మనస్తత్వాలు అతనిలో వయస్సుతోపాటు ప్రస్ఫుటంగా పెరుగుతూ వచ్చాయి. ఎవరూ వేలెత్తి చూపించలేని అపూర్వ మేధా సంపత్తి ఒకవైపు అతని స్వంతం అయితే, తన మార్గం సరి అయినదనే ధీమాతో పాటు ఒక స్పర్థ, మామూలు మనుష్యుల మామూలు తెలివి తేటలపట్ల చిన్నచూపు అసహనం ఇంకో వైపు పెరుగుతూ వచ్చాయి.

చదువుకోవడమంటే పరీక్షలు పాసవ్వడమే అనుకునే సంస్కారం వున్న సంస్కృతిలో విష్ణుకి తను చదివే సబ్జక్టులంటే విపరీతమైన మమకారం, ఇంకా ఇంకా నేర్చుకోవాలనే తపన వ్యామోహం వుండేది. ఏదో ఒక మంచి డిగ్రీ సంపాదించి ఏదో ఒక సిటీలో ప్రాక్టీసు పెట్టుకుంటే తిరిగి చూసుకోనక్కర లేక్కుండా జీవితం గడిచిపోతుంది అని అందరూ అనుకుంటుంటే ఏదో ఒకరకంగా ఏదో విశేషమైన అంశం మీద పరిశోధన చేసి మానవ వైద్య వైజ్ఞానిక శాస్త్రంలో తనదైన ఒక భూమిక వుండాలని విష్ణు కలలు కనేవాడు.

అలాంటి సమయంలోనే అన్ని పేపర్లు విశేషంగా ప్రచురించిన ఒక వార్త ఇంటర్ రిజల్ట్స్. రాష్ట్రమంతటిలోను మొదటి వాడుగా నిలిచాడు విష్ణు. ఆ తర్వాత ఢిల్లీలో పేరెన్నికగన్న ఒక మెడికల్ కాలేజీలో అడ్మిషన్ పరీక్ష రాసాడు. అక్కడ కూడ ర్యాంకులో పాసు అయ్యాడు. ఆర్యులకి వారసులం, దేవపుత్రులం అందగాళ్లకి అందగాళ్లం అనుకునే ఉత్తరాది యువకులకి ఈ కేవలం అయిదడుగుల ఎత్తున్న అపూర్వ మేధావంతుణ్ణి ఎలా అర్థం చేసుకోవాలో ఊహకందక తబిబ్బు పడిపోయారు. మొదటి సంవత్సరం ర్యాగింగ్‌కి గురి అత్యధికంగా గురయినవాళ్లల్లో విష్ణువర్ధన్ ప్రప్రథముడు. అయితే తనభాష, తన దేశం కానిచోట తగిన అసహాయతని తనలోనే అణచివేసుకున్నాడు. చదువులో మాత్రం తన లక్ష్యాన్ని మరువక ఏమాత్రం చదువు దెబ్బతినకుండా తనమానాన అను వుంటూ ఎవరితో గట్టిగా స్నేహం చెయ్యలేకపోవటంతో అతనిలో అంతకంతకూ అంతర్ముఖత్వం పెరుగుతూ వచ్చింది. ఎవరైనా ఎప్పుడైనా పలకరిస్తే అవసరాన్ని మించి ఒక వాక్యం అతని నోటినుంచి బయటికి వచ్చేదికాదు. అహంభావిగా ముద్ర వేయించుకుని, నన్ను ముట్టుకోకు నామాలకాకీ అన్నట్టు వుండేవాడు. ఐతే సబ్జక్టులో ఎవరికి ఏ అనుమానాలొచ్చినా ఓపికగా విడమర్చి పాఠాలుచెప్పి ఒకరకంగా అందరి గౌరవాన్నీ కూడా పొందగలిగేవాడు. అప్పుడు ఒక విషయం బాగా అర్థమైంది. అందరూ తనతో మాట్లాడాలంటే తనదగ్గర వున్న ఒకే ఒక సాధనం తన పదునైన బుర్ర. అందుకే అస్తమానూ తనకి వచ్చినదానిని నలుగురికీ పంచటం అలవాటయింది. ఇదివరకుట్లా తనకంటే తక్కువ తెలివితేటలున్న వారిపట్ల అసహనం పోయి నిజమైన తపనతో తన దగ్గరికి వచ్చిన వారికి సహాయపడటం వలన అతనిలో కొంత సహానుభూతి అవగాహన ఏర్పడ్డాయి. నిజంగా చెప్పాలంటే మానవత్వమున్న మనిషిగా అతన్ని మలచిన సంస్థ అతను చదివిన కాలేజీ. చదువుకి ఎంత ప్రాముఖ్యత వుందో పరిశోధనాత్మకమైన మేధా సంపత్తి వికసించటానికి సహాయపడే అనుభవజ్ఞులైన డాక్టర్లు ఉండడంతో ఇంకా బాగా అతను చదువులో రాణించాడు. సహజసిద్ధంగా మనషిలో తోటిమానవుల పట్ల దయాదాక్షిణ్యాలు మెండుగానే ఉన్నాయి. గట్టి పెంకు బయట, మెత్తని కొమ్మరికోరు లోపల వున్న కొబ్బరికాయలాంటి వాడని అతని దగ్గరికి వచ్చిన తోటి విద్యార్థులు అనుకోవటం కద్దు. అందుకే ఈ కాలేజీలో అతని పేరు కొబ్బరికాయ.

చదువుకోవడమంటే పరీక్షలు పాసవ్వడమే అనుకునే సంస్కారం వున్న సంస్కృతిలో విష్ణుకి తను చదివే సబ్జక్టులంటే విపరీతమైన మమకారం, ఇంకా ఇంకా నేర్చుకోవాలనే తపన వ్యామోహం వుండేది. ఏదో ఒక మంచి డిగ్రీ సంపాదించి ఏదో ఒక సిటీలో ప్రాక్టీసు పెట్టుకుంటే తిరిగి చూసుకోనక్కర లేక్కుండా జీవితం గడిచిపోతుంది అని అందరూ అనుకుంటుంటే ఏదో ఒకరకంగా ఏదో విశేషమైన అంశం మీద పరిశోధన చేసి మానవ వైద్య వైజ్ఞానిక శాస్త్రంలో తనదైన ఒక భూమిక వుండాలని విష్ణు కలలు కనేవాడు. ఈ కలలే అతనికి చదువులో అంచెలంచెలుగా పైకి ఎదగటానికి దోహదపడ్డాయి.

అమెరికాలో చదువుకుని, ఎఫ్.ఆర్.సి.ఎస్ పూర్తి చేసి పరిశోధనా రంగంలో తనదైన, తాను జీవితమంతా కలలుకన్న స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుని తనని కష్టపడి ఇంతటివాడిని చేసిన తల్లికోసం స్వదేశానికి తిరిగి వచ్చాడు. తను చదివిన మెడికల్ కాలేజీలోనే అసిస్టెంటు ప్రొఫెసర్ అయ్యాడు. అంచెలంచెలుగా ఎదిగాడు. అనేక అంతర్జాతీయ జర్నల్స్‌లో అతని పేరుతో పాటు అతను ప్రచురించిన పేపర్ల సంఖ్య పెరుగుతూ వచ్చింది. తను చదివిన కాలేజీలోనే పాఠాలు చెప్పాడు. చదవలేని వాళ్లపట్ల, చదవని వాళ్లపట్ల ఒక నిరసన, ఒక భరించలేనితనం అతనిలో పెరుగుతూ వచ్చింది వయస్సుతో పాటు. అతని దగ్గర కోర్సు చెయ్యటమంటే, ఒక అపూర్వమైన అవకాశమనుకునే వాళ్లెంతమందో విద్యార్థులలో అతని మేధస్సుని ఆరాధించి అతని ద్వారా తమ సర్జికల్ స్కిల్స్ మెరుగుపెట్టుకోటానికి ఒక మంచి మార్గమని నమ్మినవాళ్లు. అంతేకాదు, ఎప్పుడు ఏకాస్త తేడా వచ్చినా స్ట్రిక్టుగా అతడిచ్చిన పనిష్మెంట్లని మెరిట్ బాడ్జిల్లాగా ధరించటానికి తయారయి వచ్చినవాళ్లు. అల్లా తయారయినవాళ్లనే అతను తన విద్యార్థులుగా తన రక్షణలోకి తీసుకుంటాడు. వాళ్లని తిట్టటానికి కేవలం తనకే హక్కువుందని నమ్మేవాడు. తానుగా ఎన్నితిట్లు తిట్టినా వేరేఎవరైనా తన విద్యార్థులగురించి చులకనమాట్లాడితే సహించలేడు. అవతల వాళ్లు చెప్పేది సరి అయినాసరే తర్వాత వాళ్లని ఎంత తిట్టినా వేరేవాళ్లముందు మాత్రం తన విద్యార్థులు తన స్వంత పిల్లల్లాంటి వాళ్లనుకునేవాడు. నిన్ను కిటికీ లోంచి బయటికి!'' విసిరేస్తాను!'' 'నువ్వు వేస్ట్ పేపర్ బాస్కెట్ లాంటి వాడిని. దాని ఎదురుగా వెళ్లి ఒక గంట నుంచో!' అంటూ ఎదిగిన విద్యార్థులకి పి.హెచ్‌డి స్టూడెంట్లకి పనిష్మెంట్లివ్వటం అతనికే చెల్లింది. తన ఎదిగీ ఎదగని వయస్సులో తన టీచర్లు తనమీద ప్రయోగించిన వాక్యాలన్నిటినీ తిరిగేసి తన విద్యార్థుల మీద ప్రయోగించేవాడు.

ఇల్లా రిసెర్చ్ చెయ్యటంకోసం, ఇటువంటి విద్యార్థులని మంచి డాక్టర్లుగా తీర్చిదిద్దటంకోసం, ఈ సంస్థలో పాఠాలు చెప్పటం కోసం దేశవిదేశాలనుంచి ఎన్నో అవకాశాలని కాలదన్నాడు. తన తల్లికి తన అవసరం ఎంత వుందో తెలిసినట్లే తన దేశానికి తన అవసరం

వుందని నమ్మినవాడు. తమ చిన్న చిన్న జలుబులకి జ్వరాలకీ వైద్యం చేయించుకోలేని ప్రజ గుండె మార్పిడి లాంటి శస్త్రచికిత్సలకి ఎక్కడనుంచి డబ్బు తేగలరు? అతని పేరు గురించి విన్న వాళ్లు అతను పనిచేసే హాస్పిటల్ కాకపోయినా, అక్కడకెళితే వారాల తరబడి అప్పుడప్పుడు నెలల తరబడి తమ టైమ్ కోసం వెయిట్ చెయ్యాలని తెలిసినా అక్కడికే వచ్చేవారు. గవర్నమెంట్ హాస్పిటల్లో మామూలు మనుష్యులు ఎదుర్కొనే కష్టాలు అక్కడకూడా మెండుగానే వున్నాయి. అయితే అర్జంట్‌గా ఆపరేషన్ అవాల్సిన ఏ కేసునీ అతను పోస్ట్‌పోన్ చెయ్యలేదు. తన చేతిలో వున్న ఏ కేసునీ తన వల్ల కాదని తప్పించుకోలేదు. ప్రతి ఆపరేషన్ విజయవంతమవటానికి తన చమటనీ, రక్తాన్ని ధార పోసేవాడు. ఆపరేషన్ మధ్యలో పేషెంట్లకి రక్తం అవసరమొస్తే తమ వెంటనే గ్రూపు మాచ్ అయిన కేసుల్లో రక్తం ఇచ్చి ఆపరేషన్ కంటిన్యూ చేసేవాడని కూడా కథలు ప్రచారంలో వుండేవి. తన దగ్గరికి వచ్చిన పేషంట్స్ ఎవరనేది అతని ఎప్పుడూ పట్టేదికాదు. మనుష్యుల్ని వాళ్ల రోగాల ద్వారానే గుర్తు పెట్టుకునేవాడు. ఎదురుకుండా కూర్చున్నవాడు రాజకీయ నాయుడైనా, పార్లమెంట్‌మెంబర్ అయినా, ప్రొఫెసర్, వైస్ చాన్సలర్ ఎవరైనా అతని దగ్గరికి వచ్చేది రోగులుగానే. అందుకే ఎదుటివాడి ఆరోగ్యపరిస్థితి తీవ్రతని బట్టి చలించేవాడుకానీ వాడి పొజిషన్ మీద ఆధారపడికాదు.

అందుకే రాజకీయనాయకులలో అతనికి వైరులున్నవాళ్లు ఎక్కువనే చెప్పాలి. అయినా అతని దగ్గరికి ఎవరైనా ఎందుకువస్తారు అని ప్రశ్నించుకుంటే అతని చేసిన ఆపరేషన్ ఫెయిల్ అవటం వుండదు అనే నమ్మిక జనంలో ప్రబలంగా వుండటమే! డాక్టరుగా అతనిమీద ఎంత నమ్మకమో వ్యక్తిగా అతనంటే అంత భయపడి చచ్చేవాళ్లు. అతను వార్డులో తమ మంచం దగ్గరికి వస్తే ఎంతటివాడైనా నిలబడగలిగిన శక్తి వున్న వాళ్లందరూ నుంచునే మాట్లాడేవాళ్లు. భయమో గౌరవమో వాళ్లకే తెలియదు. అల్లా అతనికి పేరు పడిపోయింది. రికమెండేషన్స్‌కి లొంగడు. రాజకీయనాయకులకి భయపడడు. గవర్నమెంట్ తర్వాత గవర్నమెంట్ అతని ప్రతిభని గుర్తించి సత్కరించాయి. విమర్శించపూనుకున్న వాళ్లకి అతను తమ రాజకీయశక్తికి లొంగలేదనేది తప్ప వృత్తిపరంగా అతనిమీద ఎల్లాంటి నిందారోపణలు చెయ్యలేకపోయారు. ఏ రికమెండేషన్స్‌కీ ఎలా లొంగదీసే ఏ మతానికీ, జాతికీ, ధర్మానికీ, వృత్తి ధర్మాన్నీ, మేధస్సునీ మించి పెద్దపీఠం వెయ్యకూడదని నమ్మినవాడు.

అందుకే ఎందరో రాజకీయనాయులు అతనిని ఎలాగైనా ఏ కేసులోనైనా ఇరికించి అడ్డు తొలగించుకోవాలనుకున్న వాళ్లు మేధస్సుని మించి జాతికి, కులానికీ పెద్ద పీఠవెయ్యటానికి వ్యతిరేకించటం ఒక సువర్ణావకాశంలా అనిపించింది. అతనిని ఎలాగైనా తరిమెయ్యాలని కొత్తకొత్త నియమాళిని రూపొందించారు. ఒక్క మనిషినీ, అతని నిజాయితీని వేటాడటానికి ఆర్డినెన్సులు పాస్ చేసారు. రాజకీయాన్ని గర్హించినా రాజ్యాంగాన్ని గర్హించలేడు కనుక పదవినుంచి తప్పుకున్నాడు. కోర్టుల్లో విన్నవించుకున్నాడు. ఆదరించి గౌరవ బిరుదాల్నిచ్చి సత్కరించిన ప్రభుత్వమే వెళ్లగొట్టటానికి వ్యూహ రచనలు చెయ్యటం కోర్టు వారికి కూడా జీర్ణమవ్వలేదు. స్టే ఇస్తూ సర్కారువారికి తాఖీదునిచ్చారు. మళ్లీ ఉద్యోగంలో చేరాడు విజయగర్వంతో. రాజకీయనాయకులకి తలలెక్కడ పెట్టుకోవాలో అర్థమవ్వలేదు.

అక్కడితో కథ ఆఖరవలేదు. ఆ తర్వాత జరిగిన గవర్నింగ్ బాడీ మీటింగ్‌లోకి డాక్టర్ విష్ణువర్ధనరావు అందరు కూర్చుని మీటింగ్ మొదలవ్వటానికి వెయిట్ చేస్తూంటే నింపాదిగా నిశ్శబ్దంగా లోపల అడుగు పెట్టాడు. అతని తరఫు, ఆలోచించిన వాళ్లందరూ మనస్సులో అతని విజయానికి ఎంత సంతోషంగా వున్నా నిశ్శబ్దంగా కళ్లతోనే అతనికి అభివాదం చేసి ఏం జరుగుతుందా అని ఉత్కంఠతో కూర్చున్నారు. అందరి మనస్సులోను అదే అనుమానం ఇప్పుడో ఇంకాసేపట్లోనో బాంబులు పేలతాయేమో అన్నంత సస్పెన్స్ అందరికీ, మినిస్టరుగాకూడా చైర్మన్ పదవిని ఆక్రమించి అధివసించి వున్నారయ్యే మరి! ఒకటితర్వాత ఒకటి అజెండా అయిటమ్స్ అన్నీ చర్చల్లోకి వస్తున్నాయి. అందరూ యంత్రాల్లా తమవంతు చెప్పవల్సింది చెప్పి అవసరమయినచోటల్లా వాళ్ల ఓట్లు వేస్తూ పోయారు.

ఆఖరున మినిస్టర్ గారి కంచు కంఠంతో 'ఎనీ అదర్ ఐటమ్' అని అడిగారు. విష్ణువర్ధన్ చెయ్యి పైకి లేచింది. 'ఎస్, డాక్టర్ రావు?' మినిస్టర్ గారి కంఠంలో తెచ్చిపెట్టుకున్న మర్యాద. 'విత్ ద పెర్మిషన్ ఆఫ్ ది చైర్ సర్' ఒక మూసివున్న కవర్ని చైర్మన్ గారికి అందజేసి కూర్చున్నాడు.

'వ్హాట్ ఈజ్ థిస్? అడుగుతూ ఎవరు తెరిచారు. ఒకసారి పైనుంచి క్రిందదాకా దానిని చదివారు. ఆయనికి చమటలు పట్టాయని చెప్పనక్కరలేదు కదా! అందరి ముఖాలలోను ప్రశ్నార్థకం!" డాక్టర్ విష్ణువర్ధనరావుగారు తమ రాజీనామాని సబ్మిట్ చేశారు. లోగొంతుకతో అన్నారు మినిస్టర్ గారు. ఆయన అన్నదేమిటో వినిపించనివాళ్లూ విన్నవాళ్లూ ఒకేరకమైన మీమాసంలో పడ్డారు.

ఆఖరున మినిస్టర్ గారి కంచు కంఠంతో 'ఎనీ అదర్ ఐటమ్' అని అడిగారు. విష్ణువర్ధన్ చెయ్యి పైకి లేచింది. 'ఎస్, డాక్టర్ రావు?' మినిస్టర్ గారి కంఠంలో తెచ్చిపెట్టుకున్న మర్యాద. 'విత్ ద పెర్మిషన్ ఆఫ్ థె చైర్ సర్' ఒక మూసివున్న కవర్ని చైర్మన్ గారికి అందజేసి కూర్చున్నాడు.

ఇంత కోర్ట్ యుద్ధాలు చేసి ఇప్పుడు రిజిగ్నేషన్ ఇవ్వటమేమిటి గురూ! నువ్వెప్పుడూ మాకు కొరుకుడు పడని వాడివే అయినా ఇప్పుడు యుద్ధరంగం వదిలివెళ్లాలనుకున్నవాడిని ఇంత హడావిడి ఎందుకు చేశావు?' సన్నిహితులనుకున్న వాళ్ల ప్రశ్న.

'ఎందుకంటే ఈ సంస్థ ఎవరి వ్యక్తిగత జాగిర్దారీ కాదని నిరూపించటానికి. ప్రొఫెషనల్‌గా నేను సాధించాలనుకున్న దంతా సాధించాను. నేను ఏ విలువల కోసం పోరాడానో అవి మీకు ముఖ్యమనుకుంటే ఇక్కడనుండి మీరు అందుకోండి. ఇన్నేళ్ల బట్టీ మనం కాపాడుతూ వస్తున్న మన సంస్థ స్వతంత్ర ప్రాతిపదికని ఎవరి స్వార్థంకోసం బలికాకుండా చూడండి. అవతలవాళ్లు ఎంత శక్తియుక్తులున్న వాళ్లైనా మన సమైక్యతమీద అంతా ఆధారపడివుంది. అది మర్చిపోవద్దు. నేను జీవితమంతా ఇది ప్రభుత్వ వ్యవస్థకి చెందిన హాస్పిటల్ కనుక పేదలకి పెద్ద హాస్పిటల్స్‌కి వెళ్లలేనివాళ్లకే ఉపయోగపడాలనే కోరికతో ఎన్ని ఆఫర్లొచ్చినా వెళ్లలేదు. పెళ్లి, పెటాకులూ, సంసారం పిల్లలూ లేనివాడినీ. నేను ఎలా బ్రతికినా చెల్లింది. మీరలా కాదు. ఈ సంస్థ బాగుంటేనే మీ పిల్లలూ విద్యార్థులూ బాగుపడతారు. నేను ఒక స్వచ్ఛంద సంస్థలో సేవచెయ్యటానికి నిర్ణయించు కున్నాను. నా చేతనయిన సేవచేస్తూ నా శేష జీవితాన్ని గడుపు తాను. ఎవర్నయినా నా చర్యలు కష్టపెట్టీ వుంటే అది నా ఆదర్శాల బరువుతో ఒంగిన నా నడుము చేసిన ఆక్రందనగా భావించి నన్ను మన్నించండి.' తమ అన్నేళ్ల అనుభవంతో అంత మెత్తగా విష్ణు మాట్లాడటం అదే మొదటిసారని అందరూ ఒప్పుకున్నారు. అతని గొప్పతనం ముందు వినమ్రతతో ఒంగని తలలేదన్నా అతిశయోక్తి కాదు. ●